జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 2 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 5

## ఈనెల 5 న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీసీ కమిషన్ పర్యటన

**పాల్వంచ కలెక్టరేట్, నవంబర్ 1, ప్రజాజ్యోతి**

ఈనెల 5న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీసీ కమిషన్ పర్యటించనున్నట్లు కొత్తగూడెం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఇందిరా శుక్రవారం విలేకరులకు తెలిపారు బీసీ కమిషన్ పర్యటించనున్న సందర్భంగా కొత్తగూడెం కలెక్టరేట్ లో గల వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో జరిగిన అన్ని బీసీ కుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ ఐదవ తేదీన

మిగతా 2 లో...



### సమగ్ర ఇంటి సర్వే ప్రారంభం

### పాల్వంచ మండలం లో సామజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే

### -సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం అయింది



# సమగ్ర ఇంటి సర్వే ప్రారంభం

**పాల్వంచ రూరల్, నవంబర్ 1, ప్రజాజ్యోతి**

ఈ రోజు శుక్రవారం పునుకుల గ్రామ పంచాయతీ నందు జరుగుచున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమమును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించినారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క ఎన్యూమరేటర్ వారికీ కేటాయించిన బ్లాక్ ప్రకారముగా ప్రతి ఇంటిని ప్రతి కుటుంబము ను గుర్తించాలని, ఈరోజు నుండి (1వ నవంబర్ నుండి 3 వ నవంబర్) తేదీ వరకు ఇట్టి ఇంటి గుర్తింపును పూర్తి చేసి ప్రతి కుటుంబము న కు హౌస్ లిస్టింగ్ స్టికర్ ను అతికించాలని తెలియచేసినారు. ఈ సర్వే ఉద్దేశ్యం రాష్ట్రము లోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు మరియు ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కొరకై వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి మరియు రాజకీయ అవకాశములు మెరుగు పరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేయడం మరియు వాటిని అమలు చేయడం ప్రభుత్వ లక్ష్యమని ప్రజలకు తెలియ చేసి అందరు ఇంటింటి కుటుంబ సర్వే లో పాల్గొనేలా చేయాలి అని తెలియ చేసినారు. ఎన్యుమారెటర్లు సర్వే చేయుటకు తీసుకోవాలసిన జాగ్రత్తలు,సూచనలు తెలియచేసినారు. ఈ కార్యక్రమం లో పాల్వంచ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ కె విజయభాస్కర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి శ్రీ బి నారాయణ, పంచాయతీ కార్యదర్శి బి బాబూరావు, అంగన్వాడీ టీచర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## గోదావరిలో వ్యక్తి గల్లంతు

### -స్నేహితులతో కలిసి స్నానం చేస్తుండగా ఘటన

### - మరో ఇద్దరిని కాపాడిన ఫోటోగ్రాఫర్లు



**భద్రాచలం, నవంబర్ 1, ప్రజాజ్యోతి**

భద్రాచలం గోదావరి నదిలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు వ్యక్తి గల్లంతవ్వగా మరో ఇద్దరిని ఫోటోగ్రాఫర్లు కాపాడిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి వివరాలుఇలా ఉన్నాయి. హైదరాబాద్ చెందిన చలపతి(25) తన ఇద్దరి స్నేహితులతో కలిసి స్నానం చేసేందుకు స్నానాల ఘాట్ వద్ద గోదావరి నదిలోకి దిగారు. గోదావరి నదిలో స్నానం చేస్తుండగా లోతు ఎక్కువగా ఉండటంతో చలపతి గల్లంతు అవ్వగా తన స్నేహితులు ఇద్దరూ మునిగిపోతుండటంతో అక్కడే ఉన్న ఫోటోగ్రాఫర్లు రాజమండ్రి సాయి, కరకు ప్రసాద్ లు ఆ ఇద్దరు వ్యక్తులను కాపాడారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో గల్లంతైన చలపతి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్లు నదిలో గాలించంగా అదేరోజు సాయంత్రం మృతదేహం లభ్యమైంది. శుక్రవారం పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## భద్రాద్రిలో కార్తీకమాసంలో విశేష పూజలు

### -నేటి నుంచి కార్తీకమాస పూజలు ప్రారంభం

### -ఆలయ ఈవో రమాదేవి

**భద్రాచలం, నవంబర్ 1, ప్రజాజ్యోతి**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఉప ఆలయమైన అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం (శివాలయం)లో శనివారం నుంచి డిసెంబర్ 1వ తేదీవరకు కార్తీక మాసం సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో రమాదేవి తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరుల సమావేశం నిర్వహించి కార్తీకమాస పూజా కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. కార్తీకమాసంలో నాలుగు సోమవారాలు విశేష పూజలు ఉంటాయని, 15న కార్తీకపౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, స్వామివారి కల్యాణం ఉంటుందని తెలిపారు. విశేష పూజలతో పాటు సాయంత్రం సమయంలో ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఎన్నో ఆలయాలు ఉన్నప్పటికీ భద్రాచలం క్షేత్రంలో ఉమారామలింగేశ్వరస్వామి, అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయాలు ఎంతో మహిమకలిగినవని, 400 ఏళ్ల క్రితం నిర్మించిన ఆలయం కాబట్టి ఇక్కడ కార్తీకమాస పూజలు

మిగతా 2 లో...



## ఆయిల్ ఫామ్ రైతు మోములో ఆనందంభారీగా పెరిగిన ధర



*అశ్వారావు పేట, నవంబర్01, ప్రజాజ్యోతి:*
పామాయిల్ సాగు చేస్తున్న రైతులలో ఆనందం వెల్లివిరుస్తుంది, ఆయిల్ ఫామ్ గెలల ధర గత నెల అక్టోబర్ లో రూ.17,043 ఉన్న ధర రూ.2,101పెరిగి నవంబర్ లో రూ.19,144కు చేరుకుంది. పెరిగిన ఈ ధర నవంబర్ నెలలో ఫ్యాక్టరీ కి తరలిన తరలించిన గెలలకు వర్తిస్తుందని రైతులకు ఆయిల్ ఫెడ్ సీనియర్ మేనేజర్ సుధాకర్ రెడ్డి శుక్రవారం పత్రికలకు విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు.

## ముమ్మరంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

*భద్రాచలం టౌన్, నవంబర్ 1 ,ప్రజా జ్యోతి :*
భద్రాచలం పట్టణం లో శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కంభంపాటి సురేష్‌నివాసం వద్ద ఘనంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించటం జరిగింది . ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాసన్ మాట్లడుతూ 2024 , 25 సంవత్సరానికి జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుందని అన్నారు . పార్టీ నాయకులు , కార్యకర్తలు సభ్యత్వ నమోదులో కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు . తెలుగుదేశం పార్టీ లింక్ ద్వారా సభ్యత్వం నమోదు చేసుకోవాలి కోరారు . సభ్యత్వం తీసుకున్న సభ్యులకు ప్రమాద భీమా ఐదు లక్షల రూపాయలు తెలగుదేశం పార్టీ కల్పిస్తుంది తెలిపారు . ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుంచాల రాజారామ్ , ఎస్ కే అజీమ్ , కోనేరు రాము అబ్బినేని శ్రీనివాస్ , తాళ్లూరి చిట్టిబాబు , తెలుగు మహిళలు , తెలుగు యువత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయానికి ఫోల్డింగ్ ఇనుప గేటు వితరణ





*టేకులపల్లి, నవంబర్ 1, ప్రజాజ్యోతి:*
మండలంలోని శ్రీ కోదండ రామాలయానికి దాతలు ఫోల్డింగ్ ఇనుప గేటును శుక్రవారం వితరణగా అందజేశారు. కళ్యాణ మండపంలోని శ్రీ కనకదుర్గ దేవి నవరాత్రి మహోత్సవము, శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి పీఠం మాల ధారణ దరిస్తూ గత 2021 నుండి అనవాయితిగా వస్తుంది. మండపంలో కలశాలకు, అయ్యప్ప పీఠానికి కోతులు, కుక్కల వల్ల చాలా ఇబ్బంది కరంగ ఉండడంతో రూ. 20వేలు ఫోల్డింగ్ ఇనుప గేటు చేపించడం జరిగింది. శ్రీ కోదండ రామాలయం నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన వనమా వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థంతో వారి కుమారులు కొత్తగూడెం నివాసులు వనమా నాగేశ్వరరావు, వనమా శేషు కుమార్ లు రూ. 10వేలు, గోలియాతండ మాజీ సర్పంచ్ బోడ నిరోష మంగీలాల్ నాయక్ రూ. 5 వేలు, టేకులపల్లి అంబాల బాలయ్య రూ. 5 వేలు కలిసి ఫోల్డింగ్ ఇనుప గేటు చేపించడం జరిగింది. వారికి అయ్యప్ప మాల దారులు, టేకులపల్లి మండలం భక్తులు ప్రత్యేక ధన్యవాదలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

# భద్రాద్రిలో కార్తీకమాసంలో విశేష పూజలు

(మొదటి పేజీ తరువాయి... )



విశేషంగా నిర్వహించుకోవడం అనవాయితీగా వస్తుందన్నారు. 4, 11, 18, 25 సోమవారాల్లో కార్తీక మాస విశేష పూజలు ఘనంగా జరుగుతాయని, కార్తీకమాసంలో పవిత్రమైన రోజు 15న కార్తీక పౌర్ణమి, 17న స్వామివారి కల్యాణం ఉంటుందన్నారు. 27న గోదావరి నదీహారతి ఉంటుందని, ఈ నదీహారతిలో స్వామివారి పాదుకలతో అక్కడ పూజలు చేయడం జరుగుతుందన్నారు. మహిళలు అత్యధిక సంఖ్యలో హాజరవుతారని, ఈ కార్యక్రమాల నేపథ్యంలో ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. కార్తీకమాసంలో ఉదయం, సాయంత్రం ప్రసాదాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ అర్చకులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఈనెల 5 న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీసీ కమిషన్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి... )

ఖమ్మం పట్టణంలోని సమీకృత జిల్లా కార్యాలయం సముదాయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కుల సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో వివిధ బీసీ కుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సమ్మయ్య కొదుమూరి సత్యనారాయణ చిప్ప శ్రీనివాస్ కాపర్తి వెంకటాచారి వి సత్యనారాయణ చిటికెన ముసలయ్య కే శంకరయ్య బండి రాజు గౌడ్ మురికి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరవీరుల వారోత్సవాలు

**అమరవీరుల ఆశయాల కోసం నిలబడదాం..**

**గోకినేపల్లి ప్రభాకర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి**



*అశ్వారావు పేట, నవంబర్ 01, ప్రజాజ్యోతి:*
పిడిత ప్రజల భుక్తి కోసం, భూమి కోసం ,విముక్తి కోసం విప్లవ ఉద్యమంలో పోరాడి ప్రాణాలర్పించిన విప్లవ యోధులకు జోహార్లు చెబుతూ వారి ఆశయాల కోసం నిలబడదామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ అన్నారు. మండలంలోని నందిపాడు గ్రామంలో కారం రాజులు జెండాను ఆవిష్కరించగా, అమరవీరుల సంస్మరణ సభ ధర్మల శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ అమరవీరుల సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రభాకర్ మాట్లాడుతూ పీడిత, తాడిత ప్రజల కోసం వారికి భూమి, భుక్తి పెంచాలన్న ఆశయంతో అనేకమంది అమరవీరులు పోరాడి అసువులు బాసారని, వారికి నిజమైన వారసులుగా నిలబడేందుకు మనం కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారధ్యంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పోడు భూములకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలు అందరికీ ఇందిరమ్మ ఇళ్లతో పాటు రైతులకు రెండు లక్షల రుణమాఫీ కొత్త రుణాల మంజూరు తో సహా ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, మండల నాయకులు పండా ముత్యాలు, కుంజా అర్జున్, కారం మల్లేశు, కాకా బాబు, ధర్మల రాంబాబు, జెట్టి నారాయణ, కొర్రి రాజు, పెడకం లక్ష్మణుడు, కారం అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## సీపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి సబ్ డివిజన్ కార్యధర్శి పూనెం రంగయ్య




*ఆళ్ళపల్లి. నవంబర్1. ప్రజాజ్యోతి*
నవంబర్ 1 నుంచి తొమ్మిదో తారీఖు వరకు జరిగే అమరవీరుల స్మారక సభలను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి పూనెం రంగయ్య అన్నారు ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని అనంతొగు.సీతారాంపురం. మర్కోడు గ్రామాలలోని పూనెం సూరయ్య, పాయం బొర్రక్క స్మారక స్థూపాల వద్ద ఘనంగా నివాళులర్పించారు అనంతరం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బట్టు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రంగయ్య మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పిస్తూ నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల స్మారక సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు భారత విప్లవోద్యమంలో నవంబర్ నెలకి ఎంతో ప్రాధాన్యత ప్రాముఖ్యత ఉన్నదని దేశ విముక్తి కోసం అనేకమంది కమ్యూనిస్టు విప్లవ కారులు నవంబర్ నెలలోనే అమరులు కావడం అత్యంత బాధాకరమని ఆ అమరవీరులను స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మెస్సు గోపాల్ మాట్లాడుతూ దున్నేవాడికే భూమి అనే నినాదంతో అమరులు చూపిన బాటలోనే వ్యవసాయ విప్లవ పోరాటాలు సాగించాలని అన్నారు మార్క్సిజం మావో ఆలోచన విధానం ప్రాపంచిక దృక్పథం ఎంచుకున్నదని నక్సల్ బరి శ్రీకాకుళం గోదావరి లోయ పోరాటాలు మొదలుకొని అనేకమంది విప్లవ అగ్ర నేతలు పశువులు భాషారని అభివృద్ధి నిరోధక దోపిడీ అణిచివేత విధానాలపై సంఘటిత సమరశీల ఐక్య పోరాటలకు సంసిద్ధం కావాలని ప్రతిఘటన పోరాటాలను మరింత తీవ్రతరం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు బత్తిని సత్యం అటికం శేఖర్ యనగంటి రమేష్ పూనెం లక్ష్మణ్. .బొమ్మెర వీరన్న. ఎర్రయ్య పూనెం మంగ తాటి రామకృష్ణ పూనెం రమేష్ పూనెం శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరా గాంధీ ఆశయాల సాధనకై ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి

**–రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**

*పాల్వంచ, నవంబర్ 01, ప్రజాజ్యోతి:*



భారత ప్రధానిగా ఇందిరా గాంధీ చేపట్టిన సంక్షేమ పథకాలు, ఆశయాల సాధనకై ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పేద, బడుగు బలహీనవర్గాల అభివృద్ధికోసం నిరంతరం శ్రమించిన భారత మాజీ ప్రధాని, భారతరత్న, దివంగత ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం స్థానిక అయ్యప్పనగర్ లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సమావేశం నిర్వహించి దేశానికి ఆమె చేసిన అభివృద్ధిని కొనియాడారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ..పేదరికం నిర్మూలన, హరిత విప్లవానికి నిరంతరం శ్రమించిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని కొనియాడారు. గరీబీ హటావో నినాదంతో పేదరికాన్ని, అంటరానితనాన్ని రూపుమాపడానికి అహర్నిశలు పాటుపడిన మహోన్నతవ్యక్తి అని కొత్వాల అన్నారు. ఇందిరా గాంధీ ఆశయాలకనుగుణంగా తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కొత్వాల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ కనగాల నారాయణ, అడ్వకేట్ తుమ్మల శివా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కే ఆచార్యులు, కాల్వ భాస్కర్ రావు, చింతా నాగరాజు, వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, వాసుమల్ల సుందర్ రావు, ఎస్ కె చాంద్ పాషా, ధర్మసోత్ ఉపేందర్, పాబోలు నాగేశ్వరరావు, పైడిపల్లి మహేష్, కాపా శ్రీనివాస రావు, మస్నా శ్రీనివాస్, పాకలపాటి రోశయ్య చౌదరి, సందు ప్రభాకర్, యమ్మన మల్లిఖార్జున్, నక్కా నర్సింహా రావు, సల్వది రత్నం, సెట్టి కమలాకర్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాలపై పోరాడుదాం : న్యూడెమోక్రసీ

*పాల్వంచ, నవంబర్ 01, ప్రజాజ్యోతి:*

భారత విప్లవోద్యమంలో ఎందరో అమరవీరులు భూమికోసం భుక్తి కోసం దేశ విముక్తి కోసం అనేకమంది కమ్యూనిస్టు విప్లవకారులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని, వారి ఆశయాలకై పోరాడాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు. పాల్వంచలో శుక్రవారం అమరవీరులను స్మరిస్తూ కార్యాలయం వద్ద జండా ఆవిష్కరణ చేసుకొని బైక్ ర్యాలీగా అంబేద్కర్ సెంటర్ చేరుకొని సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభకు మంకెన వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా గౌని నాగేశ్వర రావు మాట్లాడుతూ..నక్సల్బరి, శ్రీకాకుళం గోదావరిలో పోరాటాలు మొదలుకొని నేటిదాకా అనేకమంది భారత విప్లవ అగ్రశ్రేణి నాయకులు మెరికల్లాంటి కార్యకర్తలు ఎందరో ఈ నవంబర్ నెలలోనే ప్రతిఘటన పోరాటంలో అమరులైయ్యారన్నారు. ఉన్నత చదువులు చదువుకొని పేదల బతుకులు మారాలని, దున్నేవాడికే భూమి దక్కాలని, పనిచేయని వారి చేతుల్లో కాదు చేసేవాడి చేతిలో ఉత్పత్తి సాధనాలు ఉండాలని, ఆశయ సాధన కోసం అనేకమంది అమరవీరులు తమ కుటుంబాలను వదిలి ఈ విప్లవజ్యంలో ప్రాణ త్యాగం చేశారన్నారు. దేశంలో కొనసాగుతున్న అర్ధవలస, అర్థ భూస్వామ్య దోపిడీ వ్యవస్థను కూకటివేలతో సహా కూల్చివేయకుండా ప్రజల ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు పరిష్కారం కావు అనేది ఆచరణ రుజువు చేసిందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు సాగిస్తూనే ఉండాలి, ఆక్రమంలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న కొత్త చట్టాలు ఏవైతే ఉన్నాయో వాటిని వ్యతిరేకిస్తూ ప్రజా హక్కులను, పౌర హక్కులను కాపాడుకోవాలని ఊపా, పిడి దేశద్రోహం లాంటి కేసులను ప్రశ్నించే గొంతుకులపై, మీడియాపై పోరాడే శక్తులపై పెట్టకుండా ఆ చట్టాలను ఎత్తివేయాలని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన సంరక్షణ నియమాల పేరుతో ఆదివాసీలను అడవుల నుండి గెంటి వేయడం కోసం కనీసంపద దోచుకోవడం కోసం ఈ చట్టాలను తీసుకువచ్చిందని వీటన్నింటి వ్యతిరేకిస్తూ పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఏ ఆశయ సాధన కోసం అనేకమంది అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారు. నేడు కేంద్ర ప్రభుత్వం అవే విధానాలతోటి మరల బ్రిటిష్ ప్రభుత్వాన్ని తలపిస్తూ కొత్త చట్టాలను తీసుకువస్తూ ప్రజలని ప్రజా హక్కులను పౌర హక్కులను ఎత్తివేస్తుందని ఆ కోణంలో అమరవీరుల ఆశయాల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వై శ్రీను, కే నరసింహారావు, ఎన్ భాస్కర్, మల్లేష్, కొమ్ము నాగయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణ, సంపత్ కుమార్, రమేష్, రామస్వామి, భీమ, వెంకన్న, నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరుల ఆశయా సాధనకై పోరాడుదాం

***సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు**

*టేకులపల్లి, నవంబర్ 01, ప్రజాజ్యోతి:*



అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం టేకులపల్లి లో కాచినపల్లి అమరవీరుల స్మారక వర్ధంతిని నిర్వహించారు. భూమి భుక్తి, విముక్తి కోసం తమ నూరేళ్ల జీవితాన్ని పేద ప్రజలకు అంకితం చేసిన అమరవీరుల ఆశయ సాధనకై పోరాడాలని అలా పోరాడినప్పుడే వారికి అర్పించే నిజమైన నివాళి అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కల్తీ వెంకటేశ్వర్లు, భూక్య హర్ష ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు భూక్య హర్జా జండా ఆవిష్కరించిన, అనంతరం కల్తీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డి.ప్రసాద్ మాట్లాడుతూ పేద ప్రజల విముక్తికై వారి సమస్యల పరిష్కారం కై పోరాడుతూ అమరులైన వీరులకు జోహార్లు అర్పించారు, మండల ప్రజా పరిషత్తు ఉపాధ్యక్షురాలు చింతా లక్ష్మి మేజర్, బేతంపూడి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నోముల పరశురాములులను ప్రజాప్రతినిధులు అని చూడకుండా పోలీసులు పట్టుకొని క్రూరంగా హింసించి కాల్చి చంపారని ఆరోపించారు. రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు నంబూరి సీతారామారావు సహచరిని ప్రగశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు సుశేనాకుమారి నీ కాల్చి చంపేశారని ఎన్కౌంటర్ అంటూ కట్టు కథలు అల్లి ప్రభుత్వం పైశాచిక ఆనందాన్ని పొందిందని వారు ఆరోపించారు. కామ్రేడ్ కోటన్న కామ్రేడ్ ఎల్లన్న ఇంకా ఎంతోమంది అమరవీరులు నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం జీవితాంతం పోరాడిన వీరులని అన్నారు. పోడు భూముల పరిరక్షణ కోసం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిస్వార్ధంగా పనిచేస్తూ ప్రజల ఆధారాభిమానాలను పొందిన నాయకులని కొనియాడారు. అమరుల ఆశియా సాధన కోసం ఐక్యంగా ఉద్యమించడం మూలానే వారి ఆశియా సాధన కోసం పోరాడిన వారు అవుతావని సిద్ధాంతా రాద్ధాంతాలతో పోరాటా వారసత్వాన్ని విడమార్చటం ద్వారా వారి త్యాగాలకు పాతర వేసిన వారం అమ్మతావని అన్నారు. కావున అమరుల సాక్షిగా వారి బాటలో పయనించడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎట్టి నరసింహారావు, గుగులోతు రామచందర్, బానోతు వెంకట్రామ్, చంధ్య, ధరావత్ వెంకన్న, శంకరాచారి, భూక్య నర్సింగ్, బాలాజీ, మాజీ సర్పంచ్ భూక్య కీర్యా, బోడమంచా, బిచ్చ, చింతలాలమ్మ, నోముల భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం

**★ ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోరం**





*టేకులపల్లి, నవంబర్ 01, ప్రజాజ్యోతి:*

మండలంలోని గంగారం పంచాయతీ సంపత్ నగర్ గ్రామంలో డిఎంఫ్ నిధుల నుంచి మంజూరు అయినా 21 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై, గురువారం అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్డు పనులను శంకుస్థాపన చేశారు. అనంతరం సంపత్ నగర్ ఆశ్రమం పాఠశాలను ఎమ్మెల్యే కోరం కనకయ్య సందర్శించి పాఠశాల విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని ఉపాధ్యాయులను, సంబంధిత అధికారులకు వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే అభివృద్ధికి పెద్ద పీటలు వేస్తుంది అని అన్నారు. గిరిజన రైతులకు లాభదాయకమైన పంట సాగు గురించి అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వం చే మొక్కలను అందించుట, ఈ పంటలకు ప్రభుత్వం తరపున రాయితీలు కల్పించుకుంటూ రైతన్నలకు చేదోడు వాదోడు గా ఉండే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూక్య దేవా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, పిఆర్ ఏ.ఈ నవీన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇది గణేష్, ఇస్లావత్ రెడ్డి నాయక్, సర్దార్, రేఖా శివాజీ, హరీష్, పాయం సమ్మయ్య, మాడే మధు, జాన్ రెడ్డి, సంపత్, వెంకటేశ్వర్లు, పాయం రమణ, బుచ్చయ్య కోరం ముతేష్, బట్టు శివ, మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి



*టేకులపల్లి, నవంబర్01, ప్రజాజ్యోతి:*

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేంధర్ ఇందిరాగాంధీ చిత్రంపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె దేశనికి చేసిన సేవలు, గొప్ప పనులు, కొని అడినారు. భారత తొలి మహిళా ప్రధానమంత్రి, నేటి మన తరనికి ఆదర్శమైన నాయకురాలు ఇందిరాగాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షుడు భూక్యా దేవా నాయక్, జిల్లా నాయకులు కోరం సురేందర్, జిల్లా మహిళా ఉపాధ్యక్షులు బండ్ల రజిని, బండ్ల శ్రీనివాస్, రాజీయా బేగం, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రెడ్యానాయక్, మధు రెడ్డి, మూడ్ సంజయ్, మోకాళ్ళ పోషాలు, సామినేని సాయి, రేఖాశివాజి, ధర్మ నాయక్, బానోత్ వెంకట్ తదితరులు పాలొగొన్నారు.

## పెద్దమ్మతల్లి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న కొత్వాల



**పాల్వంచ రూరల్, నవంబర్ 1, ప్రజాజ్యోతి:** దీపావళి పర్వదినం సందర్భంగా పాల్వంచ పెద్దమ్మతల్లి దేవాలయంలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు. గురువారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం శ్రీ కనకగదుర్గమ్మతల్లి (పెద్దమ్మతల్లి) దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో కొత్వాల పాల్గొన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రజలు, ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ప్రజలు, రైతులు, కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు ఆనందోత్సవాలతో జీవనం సాగించాలని అమ్మవారిని వేడుకొన్నారు. దీపావళి సందర్భంగా పండుగ ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని కొత్వాల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు చింతా నాగరాజు, వై వెంకటేశ్వర్లు, పాకలపాటి రోశయ్య చౌదరి భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## 139 శాతం ఉత్పత్తి సాధించిన ఇల్లందు ఏరియా



**ఇల్లందు, నవంబర్ 1, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాకు అక్టోబర్ నెలకు గాను 3.12 లక్షల టన్నులకు 4.34 లక్షల టన్నులతో 139 శాతం సాధించడం జరిగిందని ఏరియా జియం జాన్ ఆనంద్ తెలిపారు. గురువారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉల్లిగడ్డ సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. 2.12 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.44 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా, ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.72 మొత్తం 2.56 లక్షల టన్నులు మొత్తం 4.28 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందని పేర్కొన్నారు. అక్టోబర్ నెలలో 55 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామన్నారు. ఇల్లందు ఏరియాకు కేటంచిన వార్షిక బొగ్గు లక్ష్యం 20.09 లక్షల టన్నులకు గాను 24.27లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 121 శాతంతో అన్ని ఏరియాల కంటే ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులు, ఉద్యోగులకు జియం ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ఎజియం (ఐఇ) గిరిధర్ రావు, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు పాల్గొన్నారు.

## చలో వరంగల్ ఉద్యమకారుల గర్జన



**పాల్వంచ రూరల్, నవంబర్ 1, ప్రజాజ్యోతి:** తెలంగాణ ఉద్యమకారుల గర్జన ఆదివారం (నవంబర్ 3) వరంగల్లో జరగనున్నది, ప్రతి తెలంగాణ ఉద్యమకారుడు ఈ గర్జన లో పాల్గొని ,ఆంధ్రా పాలకుల చేతిలో బంది అయిన తెలంగాణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారుల పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరం ఎందరో ప్రాణాలని సైతం లెక్క చేయకుండా ప్రాణర్పణం చేశారు, ప్రాణ త్యాగాలపునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రము,ఆ నాటి ముఖ్యంత్రి కెసిఆర్ హాయంలో అమర వీరులకు ఆదరణ దొరకలేదు, ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వలేక జీవనోపాధి కల్పించలేక పోయారు ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి గతంలో కాంగ్రెస్ పార్టీ పి సి సి హోదాలో ఉన్నప్పుడు తెలంగాణ ఉద్యమకారులకు ఏవైతే హామీలు ఇచ్చారో వాటిని తక్షణమే అమలు చేయాలని కోరుతూ, ఈ ఆదివారం జరిగే తెలంగాణ ఉద్యమకారుల గర్జన కోసం చలో వరంగల్ కదిలి రావాలని కోరుకుంటూ మీ బుడగం నాగేశ్వరరావు.

# చింతోని చెలక గ్రామంలో ఫ్రైడే డ్రైడే ఇంటింటా జ్వరం సర్వే



**టేకులపల్లి,నవంబర్01,ప్రజాజ్యోతి:** మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చింతోని చెలక గ్రామంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆదేశానుసారం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య బృందం చింతోని చెలక తండ గ్రామంలో ఇంటింటా తిరిగి జ్వర సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది. ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆసుపత్రి మెట్లు ఎక్కకుండా జీవించాలంటే వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత తో పాటు అందుబాటులో ఉన్న చక్కటి పోషకాహారం తీసుకుంటూ వ్యాధి నిరోధక శక్తిని కలిగి ఉండాలని అలాగే వ్యాధులు రాకుండా ఉండాలంటే ప్రతి వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎటువంటి నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని వారానికి రెండు సార్లు డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని దోమలు పుట్టకుండా,కుట్టకుండా చూసుకోవాలని ఇది గ్రామంలోని ప్రతి ఒక వ్యక్తి బాధ్యత అని అలాగే కలుషితమైన నీటి ద్వారా, కలుషితమైన ఆహారాలు భుజించడం ద్వారా టైఫాయిడ్,కామెర్లు,వాంతులు,విరోచనాలు ప్రభలుతాయి,కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో బహిరంగ ప్రదేశాలలోని అపరిశుభ్రమైన ఆహార పదార్థాలు నీరు తీసుకోవద్దని వైద్య సిబ్బంది ప్రజలకు సూచించారు. అనంతరం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి చికిత్సను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్లు కౌసల్యసింగ్, గుజ్జ విజయ, ధనసరి రాంబాబు, ఏఎన్ఎంలు వీరభద్రమ్మ లక్ష్మీబాయి, కమల, సుజాత, పద్మ,ఆదిలక్ష్మి , జయమ్మ, సరోజ తదితరులు పాల్గొన్నారు.

# శిలాఫలకం ధ్వంసం

### –ఆవేదన వ్యక్తం చేసిన కౌన్సిలర్





**ఇల్లందు, నవంబర్ 1, ప్రజాజ్యోతి:** మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో అభివృద్ధి పనుల కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని గురువారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గత సంవత్సరం అక్టోబర్ లో ఎస్డిఎఫ్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్ శంకుస్థాపన చేయడం జరిగిందని శుక్రవారం వార్డు కౌన్సిలర్ తోట లలితా శారద తెలిపారు. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు కావాలనే శిలాఫలకాన్ని ధ్వంసం చేసినట్లు ఆమె ఆరోపించారు. ఈ విషయంపై మున్సిపల్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. శిలాఫలకాలను ధ్వంసం చేయడం సరికాదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# వెలుగులు చిమ్ముతున్న హిందూ స్మశాన వాటిక

### –స్మశాన వాటిక పరిశీలించిన చైర్మన్
### –హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు






**ఇల్లందు, నవంబర్ 1, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపల్ పరిధిలో గల హిందూ స్మశాన వాటికలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు నిరంతర లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ లైట్ల ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ప్రత్యేకంగా పర్యవేక్షించారు. హిందూ స్మశాన వాటికకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకే లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా లైట్లను ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆకాశంలో కాశ్మీర్

**చంద్రుగొండ ,నవంబర్ 1, ప్రజా జ్యోతి:** ఆకాశంలో అద్భుతం... శుక్రవారం సాయంత్రం ఆకాశంలో మబ్బుల చాటున సూర్యుడు దాక్కున్నవేళ ఆ మేఘాలు భారత దేశ భౌగోళిక పటంలోని పైభాగమైన కాశ్మీర్ ను తలపించేలా మెరుస్తూ కనపడటంతో అందరూ ఆశ్చర్యంతో తిలకించారు.



# ఘనంగా మాజీ మంత్రి వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు



పాల్వంచ(రూరల్), నవంబరు 1 , ప్రజా జ్యోతి: మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు పుట్టినరోజు వేడుకలను తన స్వగృహంలో శుక్రవారం నాడు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈజన్మదినవేడుకలకు,పాండురంగాపురం నుంచి భారీ సంఖ్యలో వనమా అభిమానులు హాజరయ్యి, వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, పూసల విశ్వనాథం, గుండాల వెంకటనారాయణ, మన్యం రాంబాబు, గుగులోతు రాంబాబు, జక్కుల వెంకటేశ్వర్లు, గుండాల రమేష్, జక్కుల శ్రీశైలం, కె .బసవయ్య తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేణుగోపాలస్వామి ఆలయానికి బంగారు వడ్డానం అందజేత



చంద్రుగొండ ,నవంబర్ 1, ప్రజాజ్యోతి: చంద్రుగొండ మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయానికి దామరచర్ల గ్రామానికి చెందిన సోమరాజు వెంకట లక్ష్మీనరసింహారావు లీలా దంపతులు బంగారు వడ్డాణమును దీపావళి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేశారు. దీని విలువ సుమారు ఒక లక్ష యాభై వేలు ఉంటుందని తెలిపారు దానితోపాటుగా పట్టు వస్త్రాలను ఆలయ పండితులకు సోమరాజు లక్ష్మీనరసింహారావు లీలా దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కుటుంబ వారసత్వం గా ఆలయ అభివృద్ధికి తాము ఇతోదికంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సోమరాజు కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు సర్వాంగ స్వర్ణకవచాలంకరణ



భద్రాచలం టౌన్, నవంబర్ 1, ప్రజాజ్యోతి: భద్రాచలంశ్రీసీతారామచంద్రస్వామిదేవస్థానంలో శుక్రవారంఅంతరాలయం లోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ. 5కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచనాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారు జామునఆలయతలుపులుతెరిచిస్వామివారికిసుప్రభాతసేవ,ఆరాధన,ఆరగింనిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

# క్రీడాకారుడికి పాకాల దంపతుల ఆర్థికసాయం

భద్రాచలం టౌన్, నవంబర్ 1, ప్రజాజ్యోతి: పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మోడెం వంశీని ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, అన్నపూర్ణ దంపతులు శుక్రవారం వారి నివాసంలో ప్రత్యేకంగా అభినందించారు. ఏజెన్సీ ప్రాంతానికి చెందిన మోడెం వంశీ పవర్ లిఫ్టింగ్ లో ఇంటర్నేషనల్ స్థాయిలో బంగారు పతకాలు తీసుకువచ్చి దేశానికి మంచి పేరుతెచ్చాడని అభినందించారు. శిక్షణ ఇచ్చిన కోచ్ జీవీ.రామిరెడ్డి (జిమ్ రెడ్డి)ని అభినందించి క్రీడాకారునికి రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి.రామిరెడ్డి, వైస్ప్రెసిడెంట్ శివ రామకృష్ణప్రసాద్, కోశాధికారి మహంతి, వెంకటకృష్ణాజిలు పాల్గొన్నారు.



# పేద కుటుంబానికి అండగా నిలిచిన అంకిరెడ్డి



చంద్రుగొండ, నవంబర్ 1, ప్రజాజ్యోతి: దీపావళి పండుగనాడు మాజీ జిల్లారైతుసమితి అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆపదలో ఉన్నవారికి తానున్నానంటూ తన దృష్టికి వచ్చిన వారికి హితోదికంగా సహాయం చేస్తూ ముందుంటున్న అంకిరెడ్డి కృష్ణారెడ్డిని పలువురు అభినందించారు. చంద్రుగొండ మండల పరిధిలోని అయ్యన్న పాలెం గ్రామానికి చెందిన తలారి పాపమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆ విషయాన్ని కార్యకర్తలు ద్వారా తెలుసుకున్న అంకిరెడ్డి కృష్ణారెడ్డి దీపావళి పండుగ నాడు ఆమె ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకుని ఆర్థిక సాయం అందజేసి ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు భోజ్యానాయక్, గోవిందరెడ్డి, ఫజల్ బక్ష్, బొర్రా సురేష్, సంక శంకర్ ,బడుగు శంకర్, కోడుమూరు దయాకర్, ఇస్లావత్ రుక్మిణి, బడుగు కృష్ణవేణి, మెకానిక్ చారి, నున్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీద్వారా సెలక్ట్ అయిన నూతన ఉపాధ్యాయులు లకు ఆత్మీయ సన్మానం

ఆళ్ళపల్లి, నవంబర్ 1, ప్రజాజ్యోతి



ఆదివాసి ఐక్య కార్యచరణ సమితి ఆళ్ళ పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో డీఎస్సీద్వారా సెలక్ట్ అయిన, నూతన ఉపాధ్యాయులు, కొమరం ధనలక్ష్మి, సుతారి విజయ్ లను ఉమ్మడి మర్కో డు గ్రామ పంచాయితీ కార్యాలయం ప్రాంగణంలో ఘనంగా శాలువా తో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు పాల్గొని మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్య ను అందించడమే కాకుండా వారి సర్వతో ముఖాభివృద్ధి కి తో డ్పడేది పాఠశాల విద్య అన్నారు. ఆధునిక కాలం లో మనిషి మనుగడ కు చదువు అనివార్య మైందని, చదువు కున్న మనిషి తన జీవితాన్ని బాగుపరచుకుంటారన్నారు. పిల్లలకు చిన్న తనం నుంచే మంచి అలవాట్లు, ప్రవర్తన, నైతిక విలువలు నేర్పిస్తే, ఉన్నత మైన మనిషి గా రాణించ గలుగుతారని. మంచి ,లక్షణాలు మాదిరి గా విద్య కూడా చిన్న తనం నుంచే అలవడాలని, విద్య ఉత్తమలక్షణాలను కలిగిస్తుందన్నారు. నూతనం గా ఉపాధ్యాయ వృత్తి లో వచ్చిన నూతన ఉపాధ్యాయులు విద్యా ప్రమాణాలు మెరుగు పర్చు టకు కృషి చేయాలని అంకిత భావంతో పని చేసి, ఫలితం సమాజానికి ఉపయోగపడాలన్నారు. ఈ కార్యక్రమములో ఆదివాసీ ఐక్య కార్యచరణ సమితి మండల అధ్యక్షులు పాయం రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం రామ నర్సయ్య, మాజీ యం పి పి పడిగ. సమ్మయ్య, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు, పాయం నర్సింహా రావు, మాజీ ఉపసర్పంచు లు, పాయం, వెంకట నారాయణ సుతారి, కాంతారావు, కొమరం ప్రభాకర్, న్యూడే మో క్రసీ డివిజన్ నాయకులు, కొమరం. సత్యనారాయణ, ఉపాధ్యాయులు, ముత్తయ్య, గోగ్గల. బాబు రవీందర్, మరియు నూతన ఉపాధ్యాయుల తల్లి దండ్రులు, సుతారి, బుచ్చి రాములు, సత్యావతి,, గ్రామ పెద్దలు, రాంబాబు, రామనాధం, అగ్ని, వినోద్, సురేష్, నారాయణ, గుమ్మడి, నర్సింహా రావు, వెంకటేశ్వర్లు, పూనెం, రాజు, ముత్తేస్, సుతారి కృష్ణ, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# పింగళి నరేష్ ను అభినందించిన ఎమ్మెల్యే



ఇల్లందు, నవంబర్ 1, ప్రజాజ్యోతి: మండలం లోని కరెంట్ ఆఫీస్ సెంటర్ లో గల పింగళి హోం డా షోరూమ్ నిర్వాహకులు పింగళి నరేష్ ను ఎమ్మెల్యే కోరం కనకయ్య అభినందించారు. శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే కోరం కనకయ్య షోరూమ్ కి వచ్చి 102వ బైక్ యూనికార్న్ కొనుగోలు చేసిన గంటా ఆయుష్ నారాయణ తరపున చిట్టి బాబుకు అందచేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దసరా, దీపావళి పండుగల సందర్భంగా అక్టోబర్ నెలలో 102 వాహనాలు రికార్డ్ స్థాయిలో అమ్మకాలు జరగడం సంతోషకరమన్నారు. పింగళి నరేష్ వ్యాపారంలోనే కాక రాజకీయాలలో సైతం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించా రు. లారీ అసోసియేషన్ అధ్యక్షుడు మౌలానా, కాంగ్రెస్ నాయకులు ధనుంజయ్, కందెరమేష్, పగడాల చందు తదితరులు పాల్గొన్నారు.